క్లుప్తంగా

నది తీర గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు



రాజోళి: మండలంలోని తుంగభద్ర నది తీర గ్రామాలు తూర్పు గార్లపాడు, తుమ్మిళ్ల, పెద్ద ధన్వాడ, రాజోళి గ్రామాల్లో బుధవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఇసుక అక్రమరవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందని వివరించారు.

అటవీ ప్రాంతాలకు వీధి కుక్కల తరలింపు



అయిజ: మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం పట్టణంలోని వీధి కుక్కలను ప్రత్యేక సిబ్బంది పట్టుకొని అటవీ ప్రాంతాలకు బుధవారం తరలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ కాలనీలలో వీధి కుక్కలను పట్టుకున్నారు. ప్రత్యేక వాహనంలో అటవీ ప్రాంతాల్లో వదిలేందుకు తీసుకెళ్లారు. మున్సిపల్ నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్ విజయ్, మున్సిపల్ సిబ్బంది అజ్మీర భాజా, నరేస్, అడివన్న, మహేంద్రనాథ్, నాగరాజు, ఆంజనేయులు, వీరేష్ పాల్గొన్నారు.

'రాష్ట్రంలో నియంత పాలన'

రాజోళి: రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కుతుందని అక్రమంగా అరెస్టులు చేసి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. పేపర్ లీకేజీ, ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాం కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శశి, మహేష్, అంజి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్

శాంతినగర్: పట్టణంలోని పెద్ద మసీద్‌లో ఉపవాస దీక్షల్లో భాగంగా 13వ రోజైన బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో రఫీ పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని కృష్ణవేణి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ మగ్బుల్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, రఫిక్, సయ్యద్ రెహ్మాన్, వెంకటేశ్వర్లు గౌడ్, కతాల్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గద్వాల క్రైం: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయలైన సంఘటన గద్వాల మండలం పరుమాల స్టేజీ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గద్వాల పట్టణానికి చెందిన రంగప్ప భార్య సుజాతలు పని నిమిత్తం మల్దకల్ గ్రామానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సాయంత్రం బైక్‌పై వస్తున్న క్రమంలో పరుమాల స్టేజీ సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కింద పడింది. ఈ ప్రమాదంలో రంగప్పకు తీవ్ర రక్త గాయాలైయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి..

మల్దకల్: మల్దకల్ నుంచి గద్వాలకు వెళ్తున్న ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి తీవ్రంగా గాయపడిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శేఖర్ వివరాల ప్రకారం గద్వాల పట్టణంలోని బంగ్లాదేశ్ కాలనీకి చెందిన ఉదయ్ మల్దకల్‌లో స్నేహితుల విందుకు హాజరయ్యాడు. తిరుగు ప్రయాణంలో బూడిదపాడు స్టేజీ దగ్గరకు రాగానే ద్విచక్ర వాహనం ముందు టైర్ ఊడిపోవడంతో అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ఘటనలో ఉదయ్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని గద్వాల ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమ ఇసుక అన్‌లోడ్

గద్వాల క్రైం: గద్వాల పట్టణంలోని టిప్పర్ ఇసుకను ఓ ఇంటిముందు బుధవారం ఉదయం ఇసుకను టిప్పర్ డ్రైవర్ అన్‌లోడ్ చేశాడు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తీసుకెళ్తూ పోలీసుల భయంతో ఇక్కడ అన్‌లోడ్ చేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఇసుకను అన్‌లోడ్ చేస్తున్న ఫొటోలను పలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని తెలిపారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు అందుబాటులోకి రాలేదు.



ధరూరు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పూలమాల వేస్తున్న నాయకులు



రాజోళి పీహెచ్‌సీలో..



అయిజలో ..



ఇటిక్యాల మండలంలోని కొండేరులో..

కులరహిత సమాజం నిర్మిద్దాం

జిల్లా వ్యాప్తంగా బుధవారం బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ దళిత, బహుజనుల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్‌రాం అని కొనియాడారు. భారత ఉప ప్రధానిగా ఆయన దేశానికి ఎనలేని సేవలందించారని, సమానత్వం కోసం, అంటరానితనం రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని, ముందుకు సాగాలని కోరారు.

– సాక్షి, నెట్‌వర్క్



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న వైఎస్‌ఆర్‌టీపీ నాయకులు



ఎర్రవల్లి చౌరస్తా బెటాలియన్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు



కేటీదొడ్డిలో నివాళులర్పిస్తున్న ఆర్‌ఐ



మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో ..



గట్టులో ..



గద్వాలలో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



అలంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



వడ్డేపల్లిలో ..

బహుజనుల జెండా ఎగురవేద్దాం

మల్దకల్: నడిగడ్డలో బహుజనుల జెండా ఎగురవేద్దామని నడిగడ్డ హక్కుల పోరాట సమతి జిల్లా అధ్యక్షుడు రంజిత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆత్మగౌరవ పాదయాత్ర 20 వరోజు బుధవారం మండలంలోని బిజ్వారం, మేకలసోంపల్లి మీదుగా కాకులారం, కుర్వపల్లి, పరుమాల గ్రామాల్లో కొనసాగింది. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో నాయకులు చిట్టిబాబు, లవన్న, విష్ణు, గోపాల్, కిష్టన్న, బీసన్న, లక్ష్మన్న, పరుషరాముడు, గోవిందు, బాలరాం తిమ్మప్ప, రాముడు తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న రంజిత్‌కుమార్

పేపర్ లీక్‌లో బండి సంజయ్ పాత్ర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్: రాజకీయ మనుగడ కోసం బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి ప్రశ్నపత్రం లీక్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాత్ర బయటపడిందన్నారు. బీజేపీ నాయకుల కుతంత్రాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఐటీ దాడులు, అక్రమ కేసులు, సీబీఐ సోదాలకు భయపడేది లేదని, కేసీఆర్ సారథ్యంలో ప్రజల కోసం ముందుకు సాగుతామన్నారు.

దిక్కుతోచని స్థితిలో నిరుద్యోగులు

మానవపాడు: పేపర్ లీకేజీతో నిరుద్యోగుల జీవితాలు దుర్భరంగా మారాయని ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రుక్మాందరెడ్డి అన్నారు. బుధవారం ఎర్రవల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల బతుకులు ఆగమవుతుంటే బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం దారుణమన్నారు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎర్రవల్లి నూతన మండల కేంద్ర ప్రతిపాదన, బీచుపల్లి ఆయిల్‌మిల్లు పునరుద్ధరణ అంశాలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో అలంపూర్ యూత్ ప్రెసిడెంట్ జోగుల రవి, ఇటిక్యాల రామచంద్రారెడ్డి, పుటన్‌దొడ్డి వెంకటేష్, భాస్కర్, ఇటిక్యాల మాజీ సర్పంచ్ సొంతన్న, భాజా, సంపత్, ప్రభాకర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రుక్మాందరెడ్డి

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు: ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. అంతకుముందు బాబూ జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా వారు నివాళులర్పించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండలంలోని జాంపల్లి గ్రామ శివారులో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఓబులోనిపల్లి గ్రామ కురువ కులస్తులు సర్పంచు పరుశురాం ఆధ్వర్యంలో గొర్రె పిల్ల బహూకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ నజీమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, డీఆర్ శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, కురుమన్న, అబ్రహం, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, సంజీవ్, భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బండిసంజయ్‌కి కఠినంగా శిక్షించాలి

గద్వాల రూరల్: పదో తరగతి పేపర్ లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ను కఠిన శిక్షించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయాల కోసం బీజేపీ ఎంపీ లీకేజీ కుట్రలు చేయడం దారుణమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, భగీరథ వంశీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి సన్మానం

గద్వాల రూరల్: ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావును మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు.

ఇష్టానుసారంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు

శాంతినగర్: పట్టణంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని ఐలమ్మ విగ్రహం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నా అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఎంఆర్సీలో పని చేసే అధికారులే అండగా ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా నడుపుతున్న కోచింగ్ సెంటర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి నరసింహులును వివరణ కోరగా శాంతినగర్‌లోని అక్షయ కోచింగ్ సెంటర్, వెంకటాపురం స్టేజీలో, అయిజలో మూడు కోచింగ్ సెంటర్లపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మహిళ అదృశ్యం

గద్వాల క్రైం: మహిళ అదృశ్యమైన ఘటన జిల్లా కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ అబ్దుల్‌షుకుర్ వివరాల ప్రకారం పట్టణానికి చెందిన భానుప్రియ వివిధ పనుల నిమిత్తం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్లింది. సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లలో, స్నేహితుల వద్ద వాకబు చేసిన ఆచూకీ తెలువలేదు. దీంతో భర్త గురునాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

ఆశావర్కర్‌పై ఫిర్యాదు

కేటీదొడ్డి: మండలంలోని పాగుంటలో గర్భిణీకి అర్ధరాత్రి పురిటినొప్పులు రాగా గ్రామంలోని ఆశవర్కర్ ఇంటికి వెళ్లి సమస్యను వివరించారు. గర్భిణీ బాధపడుతున్నా అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వకుండా ఆశవర్కర్ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో బాధిత కుటుంబసభ్యులు అంబులెన్స్‌లో ధరూర్ ఆస్పత్రికి గర్భిణీని తరలించారు. అనంతరం గర్భిణీ సోదరుడు రంగస్వామి జిల్లా అధికారులకు ఆశవర్కర్‌పై ఫిర్యాదు చేశాడు.

బైక్ ర్యాలీ

అమరచింత: బాబు జగ్జీవన్‌రావు 116 జయంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు.

ఈమేరకు ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఈ శ్యాంసుందర్ మాట్లాడుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లో సైకిల్ యాత్ర నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. బాబు జగ్జీవన్‌రావు జయంతి సందర్భంగా మండలంలోని ధర్మపురం, ఆర్ఆర్ సెంటర్, కిష్టంపల్లి, నందిమళ్ల, సింగంపేట మండలాల్లో బైక్ యాత్ర నిర్వహించి మహానుభావుల జయంతులను విజయవంతం చేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకుడు భక్తరాజు, అరుణ్, శాంతన్న, ప్రత్యూష్, వినోద్, ఎస్.రాజు, దిలీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమన్న బ్రహ్మోత్సవాలు

● నేడు స్వామి వారి రథోత్సవం

ధరూరు: మండల కేంద్రంలోని కొండేటి హనుమన్న(ఆంజనేయ) స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రం శివారు రైల్వే స్టేషన్ సమీపంలో ఆంజనేయ స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి చేరుకున్న ఆడపడుచులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. స్వామి వారి రథోత్సవం సందర్భంగా రథాన్ని ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబు చేశారు. గురువారం ఉదయం 8 గంటలకు స్థానిక పార్థ సారిథి ఆలయం వద్ద నుంచి పల్లకీసేవ వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు.

వివిధ పోటీలు..

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం ప్రాంగణంలో కోలాటం, కుర్వ డోలు, చెక్క భజన పోటీలు నిర్వహిస్తునట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఉదయం 9 గంటల లోగా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



తోరణాలతో ముసాబైన రథం

తెలంగాణలో అవినీతి రాజ్యం

అయిజ: అలంపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ఇస్టానుసారంగా కమీషన్లు తీసుకుంటున్నారని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం రాత్రి పట్టణంలోని వివిధ కాలనీల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణలో అవినీతి పాలనకు చరమగీతం పాడుదామన్నారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రైతులకు రుణమాఫీ హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆటో నడిపి, బజ్జీలు వేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బజ్జీలు వేస్తున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



కేటీదొడ్డిలో పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు



ధరూరు పోలీస్‌స్టేషన్‌లో..

గద్వాల: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం బీజేపీ నాయకులు స్థానిక వైఎస్సార్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడారు. బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల కొత్త డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు. కార్యక్రమంలో గడ్డం కృష్ణారెడ్డి, రామంజనేయులు, బండల వెంకట్రాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, జయశ్రీ, నర్సింహా, యల్లప్ప, శ్రీరాములు, ఆనంద్, రామకృష్ణ, రామంజీ, శ్యామ్, ప్రవీణ్, నల్లారెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: బండి సంజయ్ అరెస్టును ఖండిస్తూ బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతారని ఉద్దేశ్యంతో బుధవారం ఆ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సర్పంచు చిన్న బీమరాయుడు, శ్రీనువాసులు, మహదేవ్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

మానవపాడు: బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగదీష్‌రెడ్డితో పాటు మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని ఇటిక్యాల మండలంలోని కోదండాపురం పోలీస్‌స్టేషన్‌లో తరలించారు.

ఉండవెల్లి: మండలంలోని బీజేపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్ తరలించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, మహేంద్ర, రాజశేఖర్, ఉపాధ్యక్షుడు కృష్ణ, బాలకృష్ణ, పరుశరాముడు, స్వాములు, భీమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: బండి సంజయ్ అరెస్టుకు నిరసన తెలపకుండా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కిష్టన్న, శేఖర్ రెడ్డి, వేమారెడ్డి, శేఖరయ్య, హన్మంతరాయ, రామన్న, రాజు, డీలర్ రాజు, సురేష్ ఉన్నారు.

గట్టు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా మండలంలోని బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బల్గెర శివారెడ్డి, రాజప్ప, భాస్కర్, రాజప్ప, చిట్టెయ్య, నాగయ్య, నాగప్ప, లక్ష్మణ్, పాల్గొన్నారు.

శాంతినగర్: బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా పట్టణంలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, నరసింహ, రామకృష్ణ, అశోక్‌లు ఉన్నారు.